క్లుప్తంగా

విద్యతో ఉజ్వల భవిష్యత్తు



ఉన్నత విద్యపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ రాధిక

తలుపుల : విద్యతో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని సీడీపీఓ రాధిక పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కోట 3 వ అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాసంలో బాగంగా ఉన్నత విద్యపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దీప ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ కిశోర బాలికలకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీఎంఎస్‌కే తేజశ్రీ, అంగన్‌వాడీ కార్యకర్త సుశీల తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్ష



గాండ్లపెంటలో నిరాహార దీక్ష చేస్తున్న పారిశుధ్య కార్మికులు

గాండ్లపెంట: వేతన బకాయిలు మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని పారిశుధ్య కార్మికులు శుక్రవారం రెండో రోజూ నిరాహార దీక్ష కొనసాగించారు. ప్రభుత్వం స్పందించి వేతన బకాయిలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి సాంబశివ, మండల రైతు సంఘం నాయకులు రాజారెడ్డి, ఖాదర్‌బాషా కార్మికుల దీక్షకు మద్దతు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మక్బూల్ అహ్మద్

గాండ్లపెంట: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త నాగరాజు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త మక్బూల్ అహ్మద్ శుక్రవారం నాగరాజు ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, నాయకులు పామిడి ఇక్బాల్, క్రిష్టారెడ్డి, బహువుద్దీన్,మహమ్మదాలీ, మాజీ డైరెక్టర్ మేకల నరసింహులు, యోగానందరెడ్డి,అజీమ్ తదితరులున్నారు.

ఎన్‌ఎంయూఏ సంబరాలు



స్వీట్లు పంచుకుంటున్న ఎన్‌ఎంయూఏ నాయకులు

కదిరి అర్బన్: ఆర్టీసీలో ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలుపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు శుక్రవారం డిపోలో స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చిన్న చిన్న తప్పులకు ఆర్టీసీలో పెద్ద శిక్షలు వేసేవారని, అలాగే ఉద్యోగం నుంచి కూడా తొలగించేవారన్నారు. ఎన్‌ఎంయూఏ ఆధ్వర్యంలో రెండు నెలలుగా సర్క్యులర్ అమలు కోసం పోరాటాలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్టీసీలో ఉద్యోగ భద్రతా సర్క్యులర్‌ను అమలు చేస్తూ అన్ని డిపోలకు ఉత్తర్వులు జారీచేయడం సంతోషంగా ఉందన్నారు. నాయకులు ఎస్వీ రమణ, రామకృష్ణ, భైరిశెట్టి, సురేంద్ర, రమేష్‌బాబు, జీవ్లానాయక్, గంగన్న, అజీజ్ పాల్గొన్నారు.

లింగారెడ్డిపల్లిలో పోలీసుల 'పల్లె నిద్ర'



గ్రామస్తులతో సమావేశమైన ఎస్‌ఐ సోమశేఖర్

బత్తలపల్లి: లింగారెడ్డిపల్లిలో శుక్రవారం రాత్రి పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రచ్చకట్ట వద్ద గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సోమశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో అందరూ ప్రశాంతంగా జీవించాలన్నారు. అనవసరంగా ఘర్షణలకు, గొడవలకు పాల్పడవద్దని సమస్య వస్తే గ్రామ పెద్దలు వద్ద పరిష్కరించుకోవాలని, లేనిపక్షంలో పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. పోక్సో చట్టం, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో బస చేశారు.

నీటి మడుగుల్లా రహదారులు



రైల్వేగేటు వీధిలో భారీగా నిలిచిన వర్షపునీరు



చెరువును తలపిస్తున్న బ్యాంకు వీధి



వైఎస్సార్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై నిలిచిన వర్షపు నీరు

నల్లచెరువు: మండల కేంద్రంలో రహదారులు చిన్నపాటి వర్షానికే నీటి మడుగులను తలపిస్తున్నాయి. ప్రధానంగా రైల్వేగేటు వీధి, బ్యాంకు వీధి, వీవర్ కాలనీ రోడ్లపై నీరు భారీగా నిలిచిపోతోంది. ఇటీవల కురిసిన ఓ మోస్తరు వర్షానికి బ్యాంకు వీధి, రైల్వేగేటు వీధి, వైఎస్సార్ సర్కిల్లోని జాతీయ రహదారులు జలమయమయ్యాయి. జాతీయ రహదారిపై గంటల తరబడి నీరు నిలిచిపోవడంతో వేగంగా వచ్చే పెద్ద వాహనాలు, దిచక్రవాహనాలు నీరు వెదజల్లడంతో పాదచారులు, రహదారి పక్కన ఉన్న దుకాణదారులు ఇబ్బందులకు గురయ్యారు. రైల్వేగేటు వద్ద ఉన్న డ్రైనేజీ మూసుకుపోవడంతో ఆ వీధిలో సుమారు మూడు అడుగుల మేర వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మురుగు ముందుకు పోయేదెలా?



వీధిలో నిల్వ ఉన్న వర్షపు నీరు

ముదిగుబ్బ: జొన్నలకొత్తపల్లిలో వర్షం నీటితో వీధులన్నీ నిండిపోయాయి. వర్షం నీరు వెళ్లడానికి డ్రైనేజీలు లేకపోవడంతో నీరంతా వీధుల్లో నిల్వ ఉంది. దీంతో గ్రామస్తులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి నీరు నిల్వ ఉండడంతో దోమలు ప్రబలి రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వర్షపు నీటిని తొలగించడంతోపాటు డ్రైనేజీలు నిర్మించాలని వారు కోరుతున్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యం



మక్బూల్ అహ్మద్‌తో నల్లచెరువు మండల నూతన కమిటీ సభ్యులు



మక్బూల్‌అహ్మద్‌ను కలిసిన గాండ్లపెంట మండల నూతన కమిటీ సభ్యులు

నల్లచెరువు: వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ కమిటీలు పని చేయాలని వైఎస్సార్‌సీపీ కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం నల్లచెరువు మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి, నూతన కమిటీ సభ్యులు మక్బూల్ అహ్మద్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కోసం అనునిత్యం కష్టపడుతున్న కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎస్. మహ్మద్ రఫీ, సోమిరెడ్డి, నాయకులు ఆనంద్‌రెడ్డి, హైటెక్ రమణ, ఆదిమూర్తి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: వైఎస్సార్‌సీపీ కదిరి కార్యాలయంలో శుక్రవారం మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నూతన మండల కమిటీ ఆ పార్టీ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్‌ను ఘనంగా సన్మానించారు. తమపై నమ్మకం ఉంచి మండల కమిటీలో స్థానం కల్పించిన మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మక్బూల్‌అహ్మద్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. సమన్వయకర్త మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు నిత్యం ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు.

గాండ్లపెంట(ఎన్‌పీకుంట): ఎన్‌పీకుంట మండలం ముండ్లవారిపల్లిలో ఎరుకలమ్మ విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. శుక్రవారం వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్‌అహ్మద్, గాండ్లపెంట ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, మండల నాయకులు మల్లికార్జునరెడ్డి, రాఘవయ్య, చెన్నక్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో భూసారం పెంపు

తలుపుల : నవధాన్యాల సాగు భూసారం పెరుగుదలకు దోహదపడుతుందని సీఎస్‌ఏ స్టేట్ కోఆర్డినేటర్ ఆదినారాయణ పేర్కొన్నారు. ఉడమలకుర్తి గ్రామంలో సీఎస్‌ఏ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 60 మంది రైతులకు నవధాన్యాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌సీ శ్యామల, వెంకటేశ్వర్లు, సీఆర్పీ రమణ పాల్గొన్నారు.

గొర్రెలదొడ్డిని తొలగింపజేయాలని వినతి

నల్లచెరువు: పంతులచెరువు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రభుత్వానికి చెందిన సర్వే నంబర్78-2 లో 10 సెంట్ల భూమిలో అక్రమంగా వేసుకున్న గొర్రెల దొడ్డిని తొలగింపజేయాలని గ్రామస్తులు ఎంపీడీఓ రఘునాథ గుప్త, తహసీల్దార్ రవికుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సదరు స్థలాన్ని రామాలయ నిర్మాణానికి వదిలామని, అయితే అదే కాలనీకి చెందిన సోమశేఖర అనే వ్యక్తి గ్రామస్తులను ఒప్పించి గొర్రెల దొడ్డిని ఏర్పాటు చేసుకున్నాడన్నారు. ఏళ్లు గడుస్తున్నా సోమశేఖర్ స్థలాన్ని ఖాళీ చేయకుండా దురుసుగా ప్రవర్తిసున్నాడన్నారు. అధికారులు స్పందించి గొర్రెల దొడ్డిని తొలగించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త బోరు ధ్వంసం



బోరును ధ్వంసం చేసిన దృశ్యం

తనకల్లు: కోటపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త శ్రీనివాసాచారికి చెందిన బోరును కొందరు గుర్తుకు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గ్రామంలో శ్రీనివాసాచారి తన పొలంలో బోరు వేసుకొని వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి పొలంలోని బోరును పూర్తిగా ధ్వంసం చేశారు. 40 పైపులు, 500 మీటర్ల కేబుల్ తొలగించి బోరు బావిలో పడేశారు. బోరులోకి రాళ్లు వేసి పూడ్చివేశారని, నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు.

'సైనిక్' ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ

నల్లచెరువు: సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో నల్లచెరువు బ్రిలియంట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్‌కు 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్లు కార్తిక్, ఆకుల శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన బుక్యా అక్షిత్ కుమార్ నాయక్ ఆల్ ఇండియా ఏకలవ్య మోడల్ స్కూల్లో రాష్ట్రస్థాయిలో 111వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు.

ఘనంగా పోతులూరి వీరబ్రహ్మం, గోవిందమ్మ కల్యాణం



పూజలందుకున్న పోతులూరి వీరబ్రహ్మం, గోవిందమ్మ మూలవిరాట్లు

బత్తలపల్లి: తంబాపురం గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మంగారి దేవస్థానంలో శుక్రవారం పోతులూరి వీరబ్రహ్మం, గోవిందమ్మ కల్యాణంను వైభవంగా నిర్వహించారు. ఆలయంలో బ్రహ్మంగారి మూలవిరాట్‌లకు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సానే బ్రహ్మానందరెడ్డి, సానే స్వప్న దంపతులు, గ్రామ సర్పంచు సానే జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు పోతులూరి వీరబ్రహ్మం , గోవిందమ్మ కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 వరకు అన్నదానం నిర్వహించారు. రాత్రికి ఆలయంలో వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భజన బృందాలచే తెల్లవార్లు భజనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు ఆటో మల్లేసు, బీదాల మారుతిరెడ్డి, తాడిమర్రి సంజీవరెడ్డి, నాగప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

హిందూపురం టౌన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జేవీ అనిల్‌కుమార్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎంజీఎం క్రీడామైదానంలో ఆర్డీటీ గ్రాస్ రూట్ ఫుట్‌బాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్డీటీ ఆధ్వర్యంలో ఫుట్‌బాల్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేలా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఆటలో మెలకువలను నేర్చుకుని, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. హిందూపురం టౌన్, సౌత్, యునైటెడ్ క్లబ్ నుంచి క్రీడాకారులు, కోచ్‌లు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ సలీమ్, ట్రెజరర్ శేఖర్, పీడీలు లోక్‌నాథ్, విజయభాస్కర్, ఈసీ మెంబర్ విజయవాణి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆన్‌లైన్ సేవలు

కదిరి అర్బన్: స్థానిక ఎన్‌జీఓ హోంలో శుక్రవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఉచితంగా ఆన్‌లైన్, వెబ్ ఆప్షన్ సౌకర్యం కల్పించారు. కదిరి పరిసర మండలాల ఉపాధ్యాయులు అవకాశాన్ని వినియోగించుకోవాలని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, నేతలు తాహిర్‌వలీ, సుబ్బారెడ్డి సూచించారు. ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ సదుపాయం ఉంటుందని తెలియజేశారు.

జూదరుల అరెస్ట్

అగళి: మండల పరిధిలోని ఇనగలూరు సమీపంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడి చేశారు. 8 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2,350 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వీరేష్ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

పుట్టపర్తి: నియోజకవర్గంలో పుట్టపర్తి టౌన్‌తో పాటు 6 మండలాల వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ప్రకటించారు. బుక్కపట్నం మండల యూత్ విభాగం అధ్యక్షుడిగా ధర్మతేజరెడ్డి, మహిళా విభాగం పుష్పలత, రైతు విభాగం వేణుగోపాల్ రెడ్డి, బీసీ సెల్ చంద్రశేఖర్, ఎస్సీ సెల్ నీలూరి ఈశ్వర్, ఎస్టీ సెల్ సురేష్‌నాయక్, ముస్లిం మైనార్టీ మహమ్మద్‌రఫీ, క్రిష్టియన్ మైనార్టీ జోజిరెడ్డి, స్టూడెంట్ విభాగం ప్రవీణ్, పంచాయతీ రాజ్ శ్రీనివాసరెడ్డి, ఆర్‌టీఐ మాల్యవంతం మారుతి, వలంటీర్ విభాగం రామాంజనేయులు, వీవర్స్ మల్లికార్జున, వాణిజ్య విభాగం కేశవ, వైఎస్సార్ టీయూసీ ఎం. చింతల్‌రెడ్డి, అంగన్‌వాడీ విభాగం సుభాషిణి, కల్చరల్ విభాగం లక్ష్మన్న, సోషల్ మీడియా జనార్దన్ రెడ్డి, దివ్యాంగుల విభాగం నారాయణస్వామి, పబ్లిక్ రిలేషన్ విభాగం రవీందర్‌రెడ్డిని నియమించారు.

నల్లమాడ: యూత్ వింగ్ మండల అధ్యక్షుడిగా ఎస్. హరినాథరెడ్డి, మహిళా విభాగం ఇ.జయమ్మ, రైతు విభాగం కె.ప్రతాప్‌రెడ్డి, బీసీ సెల్ కె. చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ఆసాది శంకరప్ప, ఎస్టీ సెల్ వి. రాజేంద్రనాయక్, మైనార్టీ సెల్ ఎస్. సలీంబాషా, క్రిష్టియన్ మైనార్టీ సెల్ డి.యర్రపరెడ్డి, స్టూడెంట్ వింగ్ ఆర్. రమేష్‌నాయక్, పంచాయితీరాజ్ వింగ్ వి. సూర్యనారాయణ, ఆర్‌టీఐ విభాగం వై.మోహన్‌రెడ్డి, వలంటీర్స్ వింగ్ అధ్యక్షుడిగా సీ.ఈశ్వరయ్య నియమితులయ్యారు. వీవర్స్ వింగ్ జీ. శ్రీరాములు, వాణిజ్య విభాగం జీ. రాజశేఖరరెడ్డి, వైఎస్సార్‌టీయుసీ కె. హరిక్రిష్ణ, అంగన్‌వాడీ వింగ్ ఆసాది గంగాదేవి, కల్చరల్ వింగ్ ఎం. మంగేనాయక్, సోషల్ మీడియా వింగ్ బి. క్రిష్ణవర్ధన్‌రెడ్డి, దివ్యాంగుల విభాగం బీ. బాలచంద్ర, పబ్లిసిటీ వింగ్ మండల అధ్యక్షులుగా కె. సూర్యనారాయణ (యర్ర సూరి)ని నియమించినట్లు కేంద్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

పుట్టపర్తి టౌన్ యూత్ వింగ్ అధ్యక్షుడిగా వి.సందీప్‌నాయుడు, మహిళా విభాగం జి.భారతి, రైతు విభాగం డి.ఆదినారాయణరెడ్డి, బీసీ సెల్ సి. శంకర్, ఎస్సీ సెల్ జి.నరేష్, ఎస్టీ సెల్ రామస్వామినాయక్, మైనార్టీ సెల్ నిజాంవలి, క్రిష్టియన్ మైనార్టీ సెల్ గంగాధర్, స్టూడెంట్ వింగ్ తుంగా హరిప్రకాశ్, పంచాయతీ వింగ్ సోమ్లానాయక్, మున్సిపల్ వింగ్ పి.నాగిరెడ్డి, ఆర్టీఐ కె. జనార్దన, వలంటీర్ వింగ్ ముత్యాలు, వీవర్స్ వింగ్ ఆర్.రామాంజనేయులు, వాణిజ్య విభాగం రాఘవేంద్ర, వైఎస్సార్‌టీయూసీ రమేష్, అంగన్‌వాడీ వింగ్ కె.ఉమామహేశ్వరి, కల్చరల్ వింగ్ గంగిశెట్టి, సోషల్, మెడికల్ వింగ్ గంగాధర్, దివ్యాంగుల విభాగం బి.కేశవరెడ్డి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా ఎం. గోపాల్‌రెడ్డిని నియమించారు.

పుట్టపర్తి రూరల్ యూత్ వింగ్ అధ్యక్షుడిగా కె. విజయకుమార్‌రెడ్డి, మహిళా విభాగం వై.మంజుల, రైతు విభాగం కె. క్రిష్ణమూర్తిరెడ్డి, బీసీ సెల్ టి.నరేష్, ఎస్సీసెల్ సి.గంగప్ప, ఎస్టీ సెల్ జి. అనంద్‌నాయక్, మైనార్టీ సెల్ పి. రోషన్‌ఖాన్, క్రిష్టియన్ మైనార్టీ సెల్ సి. బాలకృష్ణ, స్టూడెంట్ వింగ్ ఎస్ మహేష్‌బాబు, పంచాయతీ వింగ్ వి.కుల్లాయిరెడ్డి,ఆర్టీఐ వింగ్ ఎస్ రాజశేఖర్‌రెడ్డి, వలంటీర్ వింగ్ పి. శివానంద, వీవర్స్ వింగ్ జి. సాయిరిమ్, వాణిజ్య విభాగం వెంకటేష్, వైఎస్సార్‌టీయూసీ వింగ్ బి. చంద్ర, అంగన్‌వాడీ వింగ్ డి. భార్గవమ్మ, కల్చరల్ వింగ్ చంద్రశేఖర్, సోషల్, మెడికల్ వింగ్ డి.లోకనాథ్‌రెడ్డి, దివ్యాంగుల విభాగం ఆర్ మస్తాన్, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా సి. భానుప్రకాశ్‌ను నియమించారు.

ఓడీచెరువు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడిగా శిరగం హరినాథరెడ్డి, మహిళా విభాగం సుకన్య, రైతు విభాగం ఎం.అశ్వర్థరెడ్డి, బీసీ సెల్ డి. కేశవ, ఎస్టీ సెల్ రమేష్‌నాయక్, ఎస్సీ సెల్ యల్లేశ్వర, ముస్లిం మైనారిటీ సెల్ బాబ్జాన్, క్రిష్టియన్ మైనారిటీ సెల్ బాలరాజు, విద్యార్థి విభాగం చరణ్‌రెడ్డి, పంచాయతీ రాజ్ జగన్‌మోహన్ చౌదరి, ఆర్టీఐ కె. భాస్కర్ రెడ్డి, వలంటీర్ విభాగం సి.హరినాథ్, చేనేత విభాగం బి. ఉమాపతి, వాణిజ్య విభాగం పి. బయపరెడ్డి, ట్రేడ్ యూనియన్ పి.రఫీ, అంగన్‌వాడీ స్వర్ణలత, కల్చరల్ సురేష్, సోషయల్ మీడియా కె.నరేష్, దివ్యాంగుల విభాగం మల్లిరెడ్డి, పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడిగా ఇ.భాస్కర్‌రెడ్డిని నియమించారు.

కొత్తచెరువు యూత్ వింగ్ మండల అధ్యక్షుడిగా ఆర్.అజయ్‌భార్గవ్ రెడ్డి, మహిళా విభాగం ఎం .ప్రభావతమ్మ, రైతు విభాగం వి.ఫణీంద్రరెడ్డి, బీసీ సెల్ పి. భాస్కర్, ఎస్సీ సెల్ ఎస్. రామాంజనేయులు, ఎస్టీ సెల్ ఈ.రామచంద్ర, మైనార్టీ సెల్ కెఎం. రఫీ, క్రిష్టియన్ మైనార్టీ సెల్ ఎం.కోదండరామయ్య, స్టూడెంట్ వింగ్ బి.యశ్వంత రెడ్డి, పంచాయితీరాజ్ వింగ్ టి.తిప్పారెడ్డి, ఆర్‌టీఐ విభాగం ఓ.శ్రీనివాస రెడ్డి, వలంటీర్ వింగ్ అధ్యక్షుడిగా సి.రెడ్డప్ప రెడ్డి, వీవర్స్ వింగ్ యస్.ఆంజనేయులు, వాణిజ్య విభాగం పి.రవీంద్ర రెడ్డి, వైఎస్సార్‌టీయుసీ కె.గంగప్ప, అంగన్‌వాడీ వింగ్ ఎం.శ్యామలమ్మ, కల్చరల్ వింగ్ జి.సంజీవరాయుడు, సోషల్ మీడియా వింగ్ ఎన్.రణప్రతాప్‌రెడ్డి, దివ్యాంగుల విభాగం బి. కేశప్ప, పబ్లిసిటీ వింగ్ మండల అధ్యక్షుడిగా పి.శ్రీనివాసరెడ్డిని నియమించారు.

యోగాతో మానసిక ప్రశాంతత

● ఎస్పీ రత్న

పుట్టపర్తి టౌన్: రోజూ యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుందని ఎస్పీ రత్న పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీతో పాటు పోలీసులు యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడికి గురవుతుంటారన్నారు. ఒత్తిడి నుంచి పూర్తిగా ఉపశమనం పొందడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీలు విజయకుమార్, ఆదినారాయణ, ట్రైనీ డీఎస్పీ ఉదయపావని, ఎస్‌బీ సీఐ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, సీఐలు సునీత, నరేంద్రరెడ్డి, బొజ్జప్ప, ప్రవీణ్‌కుమార్, ఆర్‌ఐలు వలి, మహేష్, ఎస్‌ఐలు లింగన్న, మల్లికార్జునరెడ్డి, కృష్ణమూర్తి, పాటు సిబ్బంది పాల్గొన్నారు

కదిరి అర్బన్: యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కలుగుతుందని ఆర్డీఓ వీవీఎస్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ పోలప్ప, ఉద్యోగులు యోగాసనాల శిక్షణా తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ వారితో ఆసనాలు వేయించారు. రోజూ యోగా సాధన చేయాలని ఆర్డీఓ ఉద్యోగులకు సూచించారు.



పుట్టపర్తిలో యోగాసనం వేస్తున్న ఎస్పీ రత్న



కదిరి జెడ్పీహైస్కూల్‌లో యోగాసనం వేస్తున్న ఆర్డీఓ వీవీఎస్ శర్మ, అధికారులు

గాండ్లపెంట: యోగాతో మానసిన ప్రశాంతతతో పాటు ఆరోగ్యంగా ఉంటామని ఉంటామని తహసీల్దార్ బాబురావు అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి అధికారులు, ఉద్యోగులు యోగాసనాలు వేశారు. ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి , ఎంఈఓ కృష్ణానాయక్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

నల్లచెరువు: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి యోగాపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు సిబ్బందితో యోగాసనాలను వేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రఘునాథగుప్త, నల్లచెరువు సర్పంచ్ పంచరత్నమ్మ, పారిశుధ్య కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లమాడ: యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోపేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో యోగా కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం ఎం. వెంకట్రామిరెడ్డి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులతో యోగాసనాలు చేయించారు.





గోపేపల్లి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల యోగా సాధన, నల్లచెరువు: యోగా శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు

సీతారామాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తనకల్లు: దిగువ చెక్కవారిపల్లిలో సీతారామాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివార్లు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.